

సద్దులకు ముస్తాబు

సద్దుల బతుకమ్మకు ఎల్లమ్మ చెరువు కట్ట ముస్తాబైంది. టూరిజం శాఖ రూ.3 కోట్లతో కట్టను సుందరీకరించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో చెరువు కట్టపైకి వెళ్లేందుకు సీసీ రోడ్డు.. కట్టపై బతుకమ్మ ఆడే స్థలంలో గ్రానైట్ రాయిని పొందుపర్చారు. చెరువు కట్ట మధ్యలో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ దాదాపు 25 వేల మంది మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటారు.

– హుస్నాబాద్



గునుగు కరువాయె..

నాడు ఊరు దాటగానే పలకరించే గునుగు పూలు.. నేడు కిలోమీటర్ల దూరం వెదికినా కనిపించడం లేదు. వ్యవసాయరంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, రైతులు కలుపు నివారణకు గడ్డి మందు పిచికారీ చేయడంతో అంతరించిపోతున్నాయి. సద్దుల బతుకమ్మకు పొలాల వెంట తిరిగినా లభించక బంతి, ఇతర పూలను కొనుగోలు చేస్తున్నారు.

– దుబ్బాకటౌన్

దరఖాస్తుల ఆహ్వానం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రభుత్వ పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు నిర్వహించేందుకు గానూ అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగినవారు ఈనెల 25వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని సూచించారు.

క్లుప్తంగా

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర అన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో డి విజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం చిన్నకోడూరులో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు శంకర్, శ్రీకాంత్, సుధాకర్, వికాస్, ప్రసాద్, శేఖర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదలకు మేలు



ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేదలకు మేలు జరుగుతుందని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఓబులాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మంత్రి హరీశ్ రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులకు ప్రా ధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచ్ ఐలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హాశం అలీకి డాక్టరేట్

సిద్దిపేటకమాన్: సిద్దిపేట పట్టణానికి చెందిన మహమ్మద్ హాశం అలీకి జేఎన్‌టీయూ డాక్టరేట్ అందజేసింది. పీహెచ్‌డీలో భాగంగా మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిజైన్ మోడిఫికేషన్ ఆఫ్ ది బ్లేడ్ ఆఫ్ వెర్టికల్ యాక్సిస్ వైండ్ టర్బైన్ రూటర్ అండ్ ఇట్స్ ఫర్ఫామెన్స్ వాల్యువేషన్‌పై చేసిన పరిశోధనకు డాక్టరేట్ అందుకున్నారు.

అన్నిమతాలకు ప్రాధాన్యం

చిన్నకోడూరు(సిద్దిపేట): అన్ని మతాలతకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యం ఇస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని చంద్లాపూర్‌లో దేవీ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపడుతుందని అన్నారు. బీఆర్ఎస్‌తోనే ప్రజలు ఆశించిన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ దుర్గారెడ్డి, నాయకులు చంద్రమౌళి, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌కు మోడల్ విద్యార్థులు



శిక్షణకు వెళ్తున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ తదితరులు

చేర్యాల(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని ఫిజికల్ ఫిట్‌నెస్ సెంటర్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థుల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు మండల పరిధిలోని ముస్త్యాల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హాజరవుతున్నట్లు ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఒకేషనల్ విద్యార్థులు ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రేడ్‌లో కొన్ని మెలకువలు నేర్చుకుంటారని పేర్కొన్నారు. ఆయన వెంట ఒకేషనల్ వీసీ చంద్రశేఖర్, ఫిజికల్ ట్రైనర్ వాసుదేవ్, రాక్ జిమ్ ఫిట్‌నెస్ ట్రైనర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రక్షకుడు జాన్ విల్సన్

ఏసీపీ సతీష్

హుస్నాబాద్: ప్రజల హృదయాల్లో గూడు కట్టుకున్న ఎస్సై జాన్ విల్సన్ ప్రజా రక్షకుడని ఏసీపీ సతీష్ కొనియాడారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. నక్సలైట్లు పేల్చిన మందుపాతరలో సీఐ యాదగిరి, ఎస్సై జాన్ విల్సన్‌తో పాటు మరికొంత మంది అమరులయ్యారని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది జాన్ విల్సన్‌ను ఆదర్శంగా తీసుకొని శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, సీఐ కిరణ్, ఎస్సై మహేష్, జాన్ విల్సన్ ట్రస్ట్ అధ్యక్షుడు గడిపె ఎల్లయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హుస్నాబాద్: జాన్ విల్సన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పోలీస్‌లు

పోలీస్ అమరవీరులకు నివాళి

మద్దూరు(హుస్నాబాద్): పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎస్ఐ షేక్ యూనుస్ మహ్మద్ అలీ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు స్తూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణలను సైతం లేక్క చేయకుండా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): విధి నిర్వహణలో పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీఐ సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేర్యాల, కొమురవెల్లి ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



మద్దూరు: నివాళులర్పిస్తున్న ఎస్ఐ, పోలీస్ సిబ్బంది

'ఉపఎన్నికల్లో గెలిచి ఏం చేశావు?'

దుబ్బాకరూరల్: ఉప ఎన్నికల్లో రఘునందన్‌రావు ఎమ్మెల్యేగా గెలిచి ఏం అభివృద్ధి చేశాడని దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాజక్కపేట, బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, హసన్‌మీరాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

తొగుట(దుబ్బాక): మండలంలోని రాంపురం, వడ్డెర కాలనీకి చెందిన పలువురు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ దోమల కొమురయ్య, నాయకులు అశోక్, భాస్కర్, భిక్షపతి, మల్లేశం పాల్గొన్నారు.



ట్రా'ఫికర్'

బతుకమ్మ, దసరా సందర్భంగా దుబ్బాక ప్రధాన రోడ్లన్నీ జనాలతో కిటకిటలాడుతున్నాయి. బస్టాండ్ నుంచి ఎల్‌బీ శాస్త్రీ విగ్రహం వరకు శనివారం ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్డుపై నిలిచిపోగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

– దుబ్బాక

గెలుపోటములు సహజం

సిద్దిపేటజోన్: గెలుపోటములను సహజంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్ పేర్కొన్నారు. శనివారం స్థానిక స్టేడియంలో సిద్దిపేట-నిజామాబాద్ జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అక్బర్, వెంకట్ పాల్గొన్నారు.



రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు రాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయాలు, మండపాల్లో భక్తులు అమ్మవార్లకు కుంకుమార్చన, పుష్పార్చన, అభిషేకాలు, అన్నదానాలు చేశారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

గజ్వేల్‌రూరల్: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు చేయూతనందించి అండగా నిలిచారు. మండల పరిధిలోని కొడకండ్లకు చెందిన గౌరయ్య అనారోగ్యానికి గురై మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న తోటి స్నేహితులు రూ. 40 వేలను జమచేసి గౌరయ్య పిల్లల చదువుల కోసం ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్‌ను శనివారం అందజేశారు. అదే విధంగా రూ. 5వేల విలువైన నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అప్పగించారు. కార్యక్రమంలో వెంకటకిరణ్, హనుమాన్‌దాస్, వెంకటేశం, ప్రభాకర్, కనకయ్య, రమేష్, రామచందరం, శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాకలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మిరుదొడ్డిలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.

బతుకమ్మ పర్వది నాన్ని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్తస మాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు 10 రకాల నాణెలను వినియోగించి బతుకమ్మ రూపాన్ని తయారు చేశారు.

– గజ్వేల్‌రూరల్





జిల్లా కేంద్రంలోని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో శనివారం ప్రముఖ చిత్రకారుడు రుస్తుం సద్దుల బతుకమ్మ చిత్రాన్ని ఆవిష్కరించారు.

– ప్రశాంత్‌నగర్ (సిద్దిపేట)

సంక్షిప్త వార్తలు

◆ **కాంగ్రెస్ వైపే యువత**

బెజ్జంకి(సిద్దిపేట): ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులు, యువకులు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని, వారంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కవ్వంపెల్లి యువసేన వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ నాయకుడు కత్తి రమేష్ పేర్కొన్నారు. శనివారం బెజ్జంకిలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించక యువతను మోసం చేసిందని మండిపడ్డారు.

◆ **విరాళం**

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని కడవేర్గు రోడ్డులో నూతనంగా చేపట్టిన దుర్గామాత ఆలయ నిర్మాణానికి పట్టణ గౌడ సంఘ అధ్యక్షుడు అంబాల బుచ్చిరాములు గౌడ్ రూ. 51,516 విరాళం అందజేశారు. శనివారం గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు నగదును అందజేశాడు.

◆ **ఎంపీపీపై చర్యలు తీసుకోండి**

మద్దూరు(హుస్నాబాద్): ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ కృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు రాగుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం జనగామ కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు.

◆ **వారసత్వ సంపద 'బతుకమ్మ'**

సిద్దిపేటకమాన్: తెలంగాణ వారసత్వ సంపద బతుకమ్మ అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీమేరీ అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

◆ **పేదల సంక్షేమమే ధ్యేయం**

దుబ్బాక: అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కౌన్సిలర్ ఆస సులోచన స్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, నాయకులు రాజమౌళి పంతులు, సురేష్, బండి రాజు, తదితరులు పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి**



చేర్యాల(సిద్దిపేట): త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు జంగా అభిషేక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సతీష్, ప్రేమ్, ధీరజ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఈటలను కలసిన బీఆర్ఎస్ నాయకులు**

ములుగు(గజ్వేల్): మండలంలోని క్షీరసాగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, తదితరులు శనివారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను శనివారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. గజ్వేల్ నుంచి ఈటల పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు.

◆ **'మోసపూరిత మాటలు నమ్మొద్దు'**

తొగుట(దుబ్బాక): ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి మోసం చేసే బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావును నమ్మవద్దని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని లింగంపేటలో శనివారం కొత్త ప్రభాకర్‌రెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపఎన్నికలో రఘునందన్‌రావు రైతులకు నాగలి ఎడ్లు, బండి, ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తానని మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుక నర్సింలు, ఉపసర్పంచ్ సుదర్శన్, ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, నాయకులు మల్లారెడ్డి, కనకయ్య, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

◆ **చిన్నపిల్లల వైద్య సేవలకు ప్రత్యేక వాహనం**

గజ్వేల్‌రూరల్: చిన్న పిల్లలకు తక్షణ వైద్యసేవలను అందించేందుకు ప్రభుత్వం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి 108ను కేటాయించింది. వివిధ రకాల వ్యాధులతో బాధపడే చిన్న పిల్లలను ప్రభుత్వాసుపత్రికి తరలించేందుకు వాహనం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పారామెడికల్ సిబ్బంది గ్రామాల్లో వివరించాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడే చిన్న పిల్లల వైద్య సేవల కోసం 108 ఇన్‌చార్జి చక్రపాణి (9502194194) ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.